# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి
- అన్నాసాగర్, ఎర్రారం, నాదులాపూర్, కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభం

అందోల్, సెప్టెంబర్ 30 : గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీజైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్నాసాగర్, ఎర్రారం, నాదులాపూర్, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. పల్లెప్రగతి ద్వారా ప్రతి గ్రామంలో ఎన్నో మౌలిక సదుపాయాలు సమకూరాయన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితోనే ఇదంత సాధ్యమయ్యాయన్నారు. అన్నాసాగర్‌లో రూ. 20లక్షలతో నూతనంగా ఆరోగ్య ఉపకేంద్రం నిర్మిస్తున్నామని, ఎర్రారంలో రూ. 45లక్షలతో బీటీ రోడ్డు, రూ. 20లక్షలతో పంచాయతీ భవనం, రూ.15లక్షలతో యాదవసంఘం భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 5లక్షలతో సీసీ రోడ్డు, రూ. లక్షతో నూతనంగా బోరును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాదులాపూర్‌లో రూ. 20లక్షలతో అన్ని వసతులతో పచాయతీ భవనం నిర్మించుకున్నామని, అంతే కాకుండా మరో రూ. 20లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రానికి సొంత భవనం నిర్మిస్తున్నామన్నారు. కొత్త పంచాయతీ అయినా కొండారెడ్డిపల్లిని సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. అన్ని వార్డుల్లో ఇప్పటికే సీసీ రోడ్డు నిర్మించామని కొత్తగా రూ. 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుంచుతున్నారని సర్పంచులను ఎమ్మెల్యే అభినందించి వారిని సన్మానించారు. ఎర్రారంలో పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు. కొండారెడ్డిపల్లిలో కొత్త పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ కవితను సీట్లో కూర్చోబెట్టి సన్మానించారు. కార్యక్రమంలో స్టేట్‌మార్కుఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ బాలయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా రైతుసమన్వయసమితి సభ్యులు లింగాగౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణాగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు అశోక్, సర్పంచులు కవితబాల్‌సింగ్, సత్యనారాయణ, పోచయ్య, నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీ ఎం మాణిక్యం, డాక్టర్ సత్యనారయణ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎర్రారంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్, జడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి

## దేశంపై అభిమానం ఉండాలి

కోహీర్, సెప్టెంబర్ 30 : దేశం అంటే ప్రతి ఒక్కరిలో ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని పోస్టాఫీసు అధికారి సంతోశ్‌కుమార్ కోరారు. శనివారం కోహీర్ పట్టణంలోని పోస్టాఫీసు ఆవరణలో మేరా దేశ్.. మేరా మిట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నకుండలో మట్టిని సేకరించారు. ఈ సంద ర్భంగా పటిష్టమైన భారతదేశాన్ని నిర్మిద్దామని ప్ర తిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది సుమలత, గోపాల్, సంగమేశ్వర్, వంశీరెడ్డి, ఉమాకాంత్, బీఆర్‌ఎస్ నాయకులు వినయ్‌కుమార్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, జాని, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధ్యతగా పని చేయాలి

నాగల్‌గిద్ద, సెప్టెంబర్ 30 : ఉపాధ్యాయులు బాధ్యతగా కర్తవ్యాన్ని నిర్వర్తించి విద్యార్థుల కు ఉన్నత లక్ష్యంవైపు పయనించే విధంగా బోధన చేసి తిర్చిదిద్దేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని మోర్గి మోడ ల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభం కానున్న బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్ అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మోర్గి మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్ ఉన్నారు.

## రైతులు అభివృద్ధి చెందాలి

కోహీర్, సెప్టెంబర్ 30 : ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో రైతులందరూ అభివృద్ధి చెందాలని పీచెర్యాగడి పీఏసీఎస్ చైర్‌పర్సన్ స్రవంతీ అరవింద్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పీచెర్యాగడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో రైతులతో మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని వివరించారు. పీఏసీఎస్ ద్వారా రుణాలు, వాహనాలు, డెయిరీ, కోళ్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్

## హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలి



సిర్గాపూర్, సెప్టెంబర్ 30: హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గౌడ్‌గాం శివారులోని కంగ్టి, నా రాయణఖేడ్ వెళ్లే ఆర్‌అండ్‌బీ డబుల్ లైన్ రహదారి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రయాగ మాధవరావుతో కలిసి మొక్కలు నాటి, నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో భాగంగా పల్లెలు, పట్టణాల్లో పచ్చని చెట్లునాటి భావి తరాలకు మంచి ఆక్సిజన్ అందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరావు, యాదవరావుపాటిల్, అటవీశాఖ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గౌడ్‌గాం వద్ద మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

## పంట విత్తనాలపై అవగాహన

సిర్గాపూర్, సెప్టెంబర్ 30: మండలంలోని అంతర్గాం ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు పంట విత్తనాల ఉపయోగం, దాని ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం స్థానిక హెచ్ఎం పర్యవేక్షణలో సంబంధిత టీచర్లు, విద్యార్థులకు గ్రామంలోని ఎరువులు, విత్తనాల దుకాణానికి తీసుకెళ్లి అక్కడ వివిధ రకాల పంటలకు సంబంధించిన విత్తనాలు, ఎరువుల ఉపయోగం, పంటల సాగుతో రైతులకు ఏ విధంగా పంట చేతికందుతాయో అనే పలు అంశాలపై దుకాణం యజామాని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ విద్యార్థులు తమ తరగతి విద్యాభ్యాసనతో పాటు క్షేత్రస్థాయిలోని విజ్ఞానాన్ని కూడా పెంపొందాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

## నేడు శేకాపూర్‌లో జాతర

జహీరాబాద్, సెప్టెంబర్ 30: శేకాపూర్ గ్రా మంలో 673వ ఉర్సే శరీఫ్ హజ్రత్‌షేక్ షహాబొద్దీన్ షేఖన్ షహీద్ తుర్కి జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం నుంచి జహీరాబాద్ మండలంలోని శేకాపూర్‌లో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి 8గంటలకు పోలీసు పటేల్, మాలి పటేల్ ఇంటి నుంచి సర్కారీ గంధం బయలు దేరుతుందన్నారు. సో మవారం మంద గడ్డ నుంచి ఊరేగింపు ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు ప్రముఖ అంతర్జాతీయ ఖవ్వాలి కార్యక్రమాలు ఉంటాయాన్నారు. ప్రజలు హాజరై జాతరను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## ఏపీజీవీబీ సేవలను వినియోగించుకోవాలి

పుల్కల్, సెప్టెంబర్30 : ఏపీజీవీబీ సేవలను వినియోగించుకోవాలనిబ్యాంకు మేనేజర్ సుదర్శన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తున్నామని, ప్రతిఒక్కరూ ఏపీజీబీవీ బ్యాం కులో ఖాతా తీసుకొని లబ్ధిపొందాలన్నారు. ఖాతాదారు సంవత్సరానికి రూ. 1500 చెల్లించి అనుకోని కారణాల వల్ల మరణిస్తే ఇన్సూరెన్స్ ద్వారా రూ. 20లక్షలు వస్తాయన్నారు. ఇటీవల పీఎంజేజేబీవై పథకం కింద పుల్కల్ గ్రామానికి చెందిన ఖాతాదారు పెద్దపురం వెంకటేశం రూ. 436తో ఇన్సూరెన్స్ చేసిన అనంతరం మృతి చెందాడన్నారు. అతడి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును అందజేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మేనేజర్ బ్యాంకు ఖాతాదారులకు సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ శ్రావణ్‌కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి, ఉప సర్పంచ్ నర్సింహులు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లోకేశ్ పాల్గొన్నారు.

## ఇంటింటికీ తాగునీరు గొప్పవరం

పుల్కల్, సెప్టెంబర్ 30: మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించే పథకం గొప్ప వరమని ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి అన్నారు. శనివారం పుల్కల్ రైతు వేదిక సమీపంలో నిర్మించిన మిషన్ భగీరథ తాగునీటి ట్యాంకును సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాల్లో మిషన్ భగీరథ గొప్పదన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీకాంత్, ఉప సర్పంచ్ కల్లపల్లి నర్సింహులు, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లోకేశ్‌ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, సెప్టెంబర్ 30 : కంగ్టి మండలం బాన్సువాడ(డి) గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువనాయకుడు హర్షవర్ధన్‌రెడ్డితో పాటు అతడి తల్లి లక్ష్మి అనారోగ్యంతో నారాయణఖేడ్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దవాఖానకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారి అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. వారు త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యచికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అవసరమైన సహకారమందిస్తానని భరోసా ఇచ్చారు.



బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## క్రీడల్లో సత్తా చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థులు

అందోల్, సెప్టెంబర్ 30: అల్గోల్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన మైనార్టీ గురుకుల జోష్–2 క్రీడోత్సవాల్లో అందోల్ మైనార్టీ బాలుర గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చి పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి కళాశాలకు పేరు తీసుకొచ్చారని ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో తగిన శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సత్తాచాటుతూ గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, వారిని అభినందించారు.




క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

## రేషన్ డీలర్ల హర్షం

కోహీర్, సెప్టెంబర్ 30 : ప్రభుత్వం తమకు న్యాయం జరిగేలా కొత్తగా జీవో నంబర్ 140ని జారీ చేసినందుకు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి అనంతరామ్, ఆయా గ్రామాల రేషన్ డీలర్లు శనివారం హర్షం వ్యక్తం చేశారు. జీవోను జారీ చేసినందుకు సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, పద్మాదేవేందర్‌రెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ సేవలను వినియోగించుకోవాలి

కోహీర్, సెప్టెంబర్ 30 : పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అందించే సేవలను విద్యార్థులందరూ వినియోగించుకోవాలని పోలీసులు కోరారు. శనివారం కోహీర్‌తో పాటు దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. మార్గమధ్యలో ఇతరులు ఎలాంటి ఇబ్బందులు కల్గించినా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్ట ప్రకారం.. చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మనోహర్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## లైబ్రరీ ఏర్పాటు చేయడం అభినందనీయం

మనూరు, సెప్టెంబర్ 30 : పాఠశాలలో లైబ్రరీని ఏర్పాటు చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బోరంచ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం లైబ్రరీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైబ్రరీ ద్వారా విద్యార్థులు మరింత జ్ఞానం పెంపొందుతుందన్నారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుకాపండరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.